



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 24-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 115 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఏపీలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఎస్ఈసీ - నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు

- తొలివిడతలో విజయనగరం, ప్రకాశం మినహా మిగతా జిల్లాల్లో

- 2019 ఓటర్ల జాబితాతోనే ఎన్నికల నిర్వహణ - న్యాయస్థానాల సూచనల మేరకే ఎన్నికలు

- స్పష్టం చేసిన ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. విజయవాడలోని ఎస్ఈసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తొలివిడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ శనివారం ఉదయం విడుదల చేశారు. సుప్రీంకోర్టు నిర్ణయం వస్తే తప్పకుండా పాటిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ ప్రాతిపదికగానే ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. నాలుగు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. తొలి దశలో విజయనగరం, ప్రకాశం జిల్లాలు మినహా మిగిలిన 11 జిల్లాల్లో ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ముందుకెళ్తున్నట్టు రమేశ్ కుమార్ స్పష్టం చేశారు. "రాజ్యాంగం రచించిన అంబేడ్కర్ మానసపుత్రికే ఎన్నికల సంఘం. ఎన్నికలు సకాలంలో నిర్వహించడం కమిషన్ విధి. ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం నుంచి మిశ్రమ అనుభవాలు ఉన్నాయి. నిన్న హాజరు కావాలని కోరినా అధికారులు రాలేదు. మధ్యాహ్నం 3గంటలకు సీఎస్, పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి హాజరుకావాలని కోరాం" అని ఎన్నికల కమిషనర్ తెలిపారు.

**ఈ ఎన్నికలు చరిత్రాత్మకం..**

ఎన్నికల వల్ల స్థానిక నాయకత్వం బలపడుతుందని ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ అన్నారు. "విధులు, నిధులు, అధికారాలు ఎన్నికల వల్లే సాధ్యం. ఏకగ్రీవ ఎన్నికలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. ఐజీ స్థాయి అధికారులతో ఏకగ్రీవాలపై దృష్టి పెడతాం. ఎన్నికల సంఘానికి నిధులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉన్నాయి. కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, జాయింట్ డైరెక్టర్, న్యాయ సలహాదారు ఎవరు లేరు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని కోర్టుకు వెళ్లాం. కోర్టు చెప్పినా ప్రభుత్వం నుంచి సరైన స్పందన కనిపించలేదు. ప్రభుత్వ ఉదాసీనతను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లా. కమిషన్‌లో కొంతమందే ఉన్నా సమర్థంగా పనిచేస్తున్నారు. సిబ్బంది కొరత ఉన్నా కమిషన్ పనితీరులో అలసత్వం ఉండదు. ఈ ఎన్నికల నిర్వహణ కమిషన్‌కు పెను సవాలే. ఉద్యోగ సంఘాలు భిన్న వాదనలు వినిపించాయి. దేశమంతటా ఎన్నికలు జరుగుతున్నా ఏపీలో వద్దనడం సరికాదు. ఉద్యోగులు ప్రజాసేవకులు... ఆ ధర్మాన్ని విస్మరిస్తే దుష్ఫలితాలు ఉంటాయి. ఈ పంచాయతీ ఎన్నికలు చరిత్రాత్మకం. ఎన్నికల సక్రమ నిర్వహణకు ప్రభుత్వం సహకరించాలి" అని నిమ్మగడ్డ రమేశ్ కుమార్ కోరారు.

**ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వానిదే బాధ్యత**

ఎన్నికల నిర్వహణ లో ఇబ్బందులు ఎదురైతే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ స్పష్టం చేశారు." దీనిపై గవర్నర్ కు నివేదిస్తా, అవసరమైతే సుప్రీంకోర్టు కు కూడా నివేదిస్తా. ఎన్నికల్లో పాల్గొనాలని ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. వారి అభిప్రాయం గౌరవించాలి. మూడు రోజుల్లో గణతంత్ర దినోత్సవం జరుపుకోనున్నాం... రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలి. ఉన్న సవాళ్ళను అధిగమించి

తరువాయి 2లో..

## దేశానికి బెంగాల్ అమూల్య సంపదనిచ్చింది

**ప్రధాని నరేంద్ర మోదీ**



కోల్‌కతా: బెంగాల్ భూమి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సహా ఎంతో మంది మహోన్నత వ్యక్తులను దేశానికి అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా శనివారం కోల్‌కతాలోని విక్టోరియా మెమోరియల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ జగదీప్ ధన్‌కర్ కూడా హాజరయ్యారు. నేతాజీ 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన స్మారకంగా స్టాంపు, నాణెంను విడుదల చేస్తూ.. ప్రతిఏటా ఆయన జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గానే జరుపుకొంటామని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని 'ఆత్మనిర్భర్ భారత్'గా తీర్చిదిద్దే క్రమంలో 130కోట్ల మంది భారతీయులను ఏ శక్తీ ఆపలేదని మోదీ స్పష్టం చేశారు.

'దేశానికి స్వాతంత్ర్యం కల్పించేందుకు నేతాజీ చేసిన త్యాగాలు మరువలేనిది. కాబట్టి ప్రతి భారతీయుడు ఆయనకు రుణపడి ఉంటాడు. ప్రపంచ దేశాల ముందు నేడు భారత్‌ను ఆయన గర్వించే విధంగా చేశారు. నేతాజీ దృఢమైన భారత్ గురించి కలలు కన్నారు. ఆయన కలలు కన్న మార్గంలో నేడు ఎల్ఏసీ నుంచి ఎల్ఓసీ వరకు పటిష్ఠంగా తయారైంది. ఈ రోజు నిర్మితమైన ఈ కొత్త భారతదేశాన్ని చూస్తే నేతాజీ భావన ఎలా ఉండేదో. ప్రపంచం మహిళల ప్రాథమిక హక్కుల గురించి చర్చిస్తున్న సమయంలోనే.. నేతాజీ భారత్‌లో ఝాన్సీ రాణి పేరుతో వీరనారీమణులతో స్వాతంత్ర్య సంగ్రామం కోసం రెజిమెంట్‌ను తయారు చేశారు. వారికి శిక్షణ ఇచ్చి దేశం కోసం పాటు పడేలా తయారు చేశారు' అని మోదీ ఆయన సేవల్ని కొనియాడారు.

బెంగాల్ గురించి మాట్లాడుతూ.. ఈ భూమి దేశానికి అన్ని రంగాల్లో వెలకట్టలేని సంపదను ఇచ్చిందన్నారు. 'నేతాజీ వంటి మహోన్నత వ్యక్తిని కన్న ఈ నేలకు నేను వందనాలు చేస్తున్నా. ఆయన దేశంలోని ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమే. ఆయన త్యాగాల్ని, సేవల్ని గుర్తుపెట్టుకోవడం మన విధి. మన దేశానికి జాతీయ గీతాన్ని అందించింది కూడా ఈ భూమే' అని మోదీ పేర్కొన్నారు. దేశంతో పాటు బెంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## అధికారం తప్ప.. బాధ్యతలు పట్టవా..?

**మంత్రి బొత్స సత్యనారాయణ**



నెల్లూరు: ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌కు అధికారం తప్ప.. బాధ్యతల గురించి పట్టించుకోవడం లేదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండి పడ్డారు. శనివారం ఆయన నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎస్ఈసీకీ అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని.. అధికారాన్ని, బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ తప్పనిసరని ప్రధాని చెప్పారు. ప్రజారోగ్యం ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఓ రాజకీయ నేతలా నిమ్మగడ్డ వ్యవహరిస్తున్నారని.. వ్యక్తిగత అవసరాల కోసమే ఆయన పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల ప్రాణాలే ముఖ్యమని ప్రభుత్వం చెబితే పట్టించుకోవడం లేదు.. రేపు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదని మంత్రి బొత్స ప్రశ్నించారు.

**ఎవరి మెప్పు కోసం..?**

"గతంలో గోపాల కృష్ణ ద్వివేది ఎంత పకడ్బందిగా ఎన్నికలు నిర్వహించారో మీకు తెలుసు. నిమ్మగడ్డ రమేష్ వ్యక్తిగత స్వార్థం, పరిచయాల కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఎవరి కోసం ఈ ఎన్నికలు. గతంలో మేము ఎన్నికలు నిర్వహించ మంటే ఎందుకు పెట్టలేదు. చంద్రబాబు మీ స్నేహితుడని, సామాజిక వర్గమని ఎన్నికలు పెట్టలేదా.. ఇప్పుడు ఈ ఎన్నికలు మీకు పదవిచ్చిన చంద్రబాబు మెప్పు పొందడానికా..? చంద్రబాబుతో నిమ్మగడ్డ రమేష్ లాలూచి పడ్డారు. ఎన్నికలు మూడు నెలల వాయిదా వేయడం వల్ల ఏలాంటి నష్టం లేదు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేయడం ఎంత వరకు కరెక్టు. రాజ్యంగ వ్యవస్థలో నిమ్మగడ్డ వంటి వ్యక్తులు ఉండటం చాలా దురదృష్టం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాతే ప్రభుత్వ నిర్ణయం ఉంటుంది. రాష్ట్రంలో ప్రతి విషయానికి చంద్రబాబు అల్లకల్లోలం సృష్టిస్తున్నారని" మంత్రి బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు.

## చైనా తగ్గించేదాకా.. భారత్ తగ్గదు

**లద్దాఖ్ ప్రతిష్టంభనపై రాజ్‌నాథ్ సింగ్**



దిల్లీ: తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లో సైన్యాన్ని వెనక్కి మళ్లించే తొలి బాధ్యత చైనాదేనని, ఆ ప్రక్రియను డ్రాగన్ మొదలుపెడితేనే భారత్ కూడా సైన్యాన్ని తగ్గిస్తుందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టంగా చెప్పారు. లద్దాఖ్ సరిహద్దు వివాదంతో గతేడాది మే నుంచి ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. దీనిపై ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. చర్చల ద్వారా ఈ సమస్య పరిష్కారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

"సరిహద్దుల్లో బలగాల తగ్గింపు జరగదు. దీనిపై చైనా తొలి బాధ్యత తీసుకుని సైన్యాన్ని వెనక్కి తీసుకెళ్లే వరకు భారత్ బలగాలను తగ్గించబోదు" అని ఆ ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా గ్రామాన్ని నిర్మిస్తుందన్న వార్తలపై ప్రశ్నించగా.. రక్షణమంత్రి స్పందిస్తూ.. "గత కొన్నేళ్లగా సరిహద్దుల్లో చైనా అలాంటి నిర్మాణాలు చేపడుతోంది. ఇప్పుడు భారత్ కూడా వాస్తవాధీన రేఖ సమీపంలో స్థానికులు, భద్రతాసిబ్బంది అవసరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టింది" అని తెలిపారు.

అంతేగాక, చర్చల ద్వారానే ఇరు దేశాల నడుమ ప్రతిష్టంభన తొలగనుందని విశ్వాసం వ్యక్తం చేసిన రాజ్‌నాథ్.. త్వరలోనే ఇందుకు సంబంధించి మరో విడత

తరువాయి 2లో..

## నేతాజీ జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలి

**ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



హైదరాబాద్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక, లింగవివక్ష, కులతత్వం, మతతత్వం వంటి సామాజిక దురాచారాలు లేనటువంటి సమాజ నిర్మాణం దిశగా

తరువాయి 2లో..




## గణతంత్ర దినోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి**



విశాఖపట్నం : ఈనెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవ ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టరు యం. వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ అయిన వి.వినయ్ చంద్ పతాకావిష్కరణ గావిస్తారని అనంతరం పోలీసు వందనం స్వీకరిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు పారిశుద్ధ్యం జీవీఎంసీ వారు చూసుకోవాలని, విశాఖపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి మొత్తం

తరువాయి 2లో..

## ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ కు మధ్య జరుగుతున్న పోరు సమాజానికి మంచిది కాదు

### కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు



విశాఖ సిటీ : రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య జరుగుతున్న పోరు సమాజానికి మంచిది కాదని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు అభిప్రాయపడ్డారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేస్తూప్రభుత్వం, ఎన్నికల కమిషన్ లు రాజ్యాంగ బద్ధంగా పనిచేసేవున్నారు. ఘర్షణ వైఖరితో ఇరువురు పోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ల మధ్య పోరు టామ్ అండ్ జెర్రీ ఆటలా ఉందన్నారు.ఎన్నికలు సకాలంలో జరిగి,స్థానిక సంస్థలు బలోపేతం కావాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఇరువురు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు..అన్ని పార్టీల నేతలను పిలిచి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అన్ని చోట్లా పోటీ చేసే ఆలోచనలో అధిష్టానం ఉందన్నారు. ప్రజలు విజ్ఞతతో అలోచించి స్థానిక ఎన్నికల్లో ఓటు వెయ్యాలని సంకు వెంకటేశ్వర రావు సూచించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి చేయూత



విశాఖపట్నం : వృత్తిపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని అందుకు తాము పూర్తి సహకారం అందిస్తామని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గ్రేటర్ కమిషనర్ సృజన అన్నారు.శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్-2021 రాష్ట్ర డైరీని జీవీ ఎంసి కమిషనర్ ఛాంబర్‌లో వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగర అధ్యక్షుడు పి. నారాయణ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వర్కింగ్ జర్నలిస్తులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జర్నలిస్టులకు గృహ వసతి కల్పించాలని అదేవిధంగా భీమా సౌకర్యం ఏర్పరచాలని తెలిపారు.వృత్తి పరంగా అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వ పరంగా రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు. కోవిడ్ బాధిత జర్నలిస్టులకు ఆర్థిక సాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఏపీడబ్ల్యూజెఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, ఉపాధ్యక్షుడు కె.మురళీకృష్ణ శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి.రాంబాబు,ఫొటో జర్నలిస్ట్ పిల్లా నగేష్‌బాబు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సొండి కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - డెప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కు వినతిపత్రం అందజేత



శ్రీకాకుళం : సొండి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ డెప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ను శ్రీ నవ్యాంధ్ర సొండి సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష , ఉపాధ్యక్షులు నేమలిపురి కోటేశ్వర చౌదరి, మొగలి పురి కిషోర్ కుమార్ లు కోరారు. శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో వారు శనివారం ఉదయం మాట్లాడుతూ అత్యంత దీనస్థితిలో ఉన్న తమ తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా జీవన స్థితిగతులు మారేందుకు అవకాశం ఉంటుందని కోరారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పూర్తి వివరాలతో ఒక నివేదికను సమర్పించాలని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి మంచి నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కృష్ణదాస్ ను కలిసిన వారిలో సాహుకారి నాగేశ్వరరావు, డాక్టర్ గిరిబాబు తదితరులు ఉన్నారు.

## అమ్మినాయుడు కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం ధర్మాన పరామర్శ



శ్రీకాకుళం : బెండి వానిపేటలో ఇటీవల స్వర్గస్తులైన ఎన్ని అమ్మి నాయుడు కి శ్రద్ధాంజలి ఘటించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్. అమ్మి నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎన్ని ధనుంజయ రావు కి సోదరులు. కార్యక్రమంలో బుర్రా ఆదినారాణ శాస్త్రి, పెరాడ హెమసుందర్, ఎన్ని రంగబాబు, ఎన్ని చల్లయ్య, కోటిపాత్రుని హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ సనపల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### మినీ ట్రక్కు కేటాయించాలి

కొయ్యూరు : రేషన్ బియ్యం పంపిణీకి 10 గ్రామాలు 3వేల మంది జనాభా ఉన్న కొయ్యూరు మండలం ఎం.మాకవరం గ్రామ సచివాలయానికి ప్రత్యేకంగా మినీ ట్రక్కును కేటాయించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొర్రు నూకరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. చీడిపాలెం, ఎం.మాకవరం రెండు గ్రామ సచివాలయాలకు కలిపి ఒకే మినీ ట్రక్కు కేటాయించారని తెలిపారు. దీని వల్ల రేషన్ పంపిణీకి ఇబ్బంది ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు.

మొదటి పేజీ తరువాయి

## చైనా తగ్గించేదాకా.. భారత్ తగ్గదు

చర్చలు జరగనున్నట్లు చెప్పారు. జనవరి 19నే ఈ చర్చలు జరగాల్సి ఉండగా.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడినట్లు తెలిపారు. నేడు, లేదా ఆదివారం భారత్-చైనా మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగే అవకాశముందని వెల్లడించారు.

గతేడాది మేలో లద్దాఖ్ సరిహద్దు వివాదంతో ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఆ తర్వాత జూన్‌లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణలతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లో రెండు దేశాలు భారీగా బలగాలను మోహరించాయి. అయితే సమస్య పరిష్కారం కోసం ఇరు దేశాల మధ్య ఇప్పటివరకు ఎనిమిది సార్లు చర్చలు జరిగినప్పటికీ అవి కొలిక్కిరాలేదు.

## గణతంత్ర దినోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

కార్యక్రమ ఏర్పాట్లును పర్యవేక్షించాలన్నారు. పాఠశాల పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. వేదికను అలంకరించాలని ఉద్యానవన శాఖ, వి.ఎం. ఆర్. డి. ఎ. అధికారులను ఆదేశించారు. కార్యక్రమం జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఈఈని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన విషయాలను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఎస్.డి.సి. రంగయ్య, డిఆర్ఓ ప్రసాద్, ఏ.వో. రామ్మోహన్ రావు, పౌరసరఫరాల అధికారులు నిర్మలాబాయి, శివ ప్రసాద్, సి.పి.ఓ. ప్రకాష్ రావు, జీవీఎంసీ, వుడా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేతాజీ జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలి

యువత కృషి చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 125వ జయంతిని పురస్కరించుకుని 'పరాక్రమ దివస్' నేపథ్యంలో హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని (ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ) సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. అంతకు ముందు నేతాజీ చిత్రం వద్ద నివాళులు అర్పించారు.

మన దేశ జనాభాలో 65 శాతం మంది 35 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగి ఉన్నారని, ప్రతి పౌరుడు సమాన అవకాశాలను పొందే, వివక్షకు తావులేని సంతోషకరమైన, సుసంపన్నమైన నవభారత నిర్మాణంలో పాలు పంచుకునే దిశగా ముందుకు రావాలని సూచించారు. నేతాజీ వ్యక్తిత్వంలో పరాక్రమం ప్రతిబింబిస్తుందని, ఆయన జయంతిని దేశ ప్రజల్లో స్ఫూర్తిని రగిలించే విధంగా పరాక్రమ దివస్‌గా జరుపుకోవాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ పోషించిన పాత్ర నిరుపమానమైనదని, కులం, మతం, ప్రాంతం, భాష వంటి ఇతర గుర్తింపులకు అతీతంగా మనమంతా భారతీయులమని బోస్ ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. కుల వ్యవస్థలేని భారతదేశాన్ని నేతాజీ ఆకాంక్షించారని నొక్కి చెప్పారు. 1940 ల్లోనే అన్ని కులాలు, మతాలకు చెందిన సైనికులంతా కలిసి ఒకే రకమైన వంటలతో సహపంక్తి భోజనాలు చేసే దిశగా ఆయన స్ఫూర్తిని రగిలించారన్నారు. నేతాజీ స్ఫూర్తిదాయక లక్షణాలను ప్రస్తావిస్తూ.. యుద్ధ ఖైదీలుగా ఉన్న సైనికులను ఉత్సాహపరచి, వారిలో స్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర్య సమరయోధులుగా మలచారని, నేతాజీ లాంటి నాయకుడి కోసం వారంతా స్వరాజ్య సాధన కోసం తుది శ్వాస వరకూ పోరాడేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ హర్‌ప్రీత్ సింగ్, అదనపు డైరెక్టర్ జనరల్ బెన్‌హర్ మహేష్ దత్ ఎక్కా, అధ్యాపక సిబ్బంది, శిక్షణ పొందుతున్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ముందుకు వెళ్తా. రాజ్యాంగ బాధ్యతలు పూర్తి చేయడానికే ముందుకు వెళ్తా. ఇది నా వ్యక్తిగత నిర్ణయం కాదు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం, జిల్లా కలెక్టర్ ల సహకారం ఉంటుందని భావిస్తున్నా. వివరాలు ఇవ్వడం లో పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి, కమిషనర్ విఫలం అయ్యారు. 2021 ఓటరు జాబితా ప్రకారం ఎన్నికలకు వెళ్ళాలి. కానీ విధిలేని పరిస్థితుల్లో 2019 నాటి ఓటరు జాబితా తోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాం. దీంతో 3.6 లక్షల మంది యువత ఓటు హక్కు కోల్పోతున్నారు. పంచాయతీ రాజ్ శాఖ అలసత్వం, బాధ్యతా రాహిత్యం వల్ల ఇది జరిగింది. సరైన సమయంలో దీనిపై కమిషన్ చర్యలు తీసుకుంటుంది. సోమవారం వరకు నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని ప్రభుత్వం కోరింది. కానీ ఇది సహేతుకంగా లేదని కమిషన్ అభిప్రాయపడింది. ఎన్నికల నిర్వహణ కు ముందుకు వెళ్లాలనే నిర్ణయం తీసుకుంది. కొన్ని సమాచారాలు రహస్యం గా ఉండాలి కానీ సీఎస్ రాసిన లేఖ నాకు చేరక ముందే టీవీ ఛానెళ్ళలో వచ్చింది. ఇక నుంచి అయినా గోప్యత పాటించాలి'' అని రమేశ్ కుమార్ అన్నారు.

## ఆస్తిపన్నుకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన వీసిసిఐ




విశాఖపట్నం : నేడు దత్ ఐలండ్ లో గల వీసిసిఐ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న సభ్యులు జి . వీర మోహన,అధ్యక్షుడు - విసిసిఐ, రవి గోడే, కార్యదర్శి -విసిసిఐ, జీజా వల్సరాజ్ , వైస్ ప్రెసిడెంట్-ఉమెన్స్ వింగ్, విసిసిఐ మరియు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యుఎ) ప్రతినిధి, శ్రీ ధర్మేందర్ వరద, కార్యదర్శి-క్రెడాయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తిపన్నుపై నవంబర్ 24 న ప్రభుత్వం G.O. M.S. నెం .198. ఈ GO ప్రకారం ఆస్తి పన్ను యొక్క మూలధన విలువపై ఒక నిర్దిష్ట శాతంగా విధించబడుతుంది మరియు 2021 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తుందని. నివాసానికి 0.10% నుండి 0.50% మరియు వాణిజ్యానికి 0.20% నుండి 2% వరకు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఆస్తి కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ పన్నులు పెంచడానికి ఇది సరైన సమయం కాదని భావిస్తారు. ప్రజలు చాలా మంది ఆదాయాన్ని తగ్గించి, లక్షలాది ఉద్యోగాలను నాశనం చేసిన కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె విలువలు నివాస భవనాలకు 20%, వాణిజ్య భవనాలకు 50% తగ్గాయి. వాస్తవానికి చాలా వాణిజ్య సంస్థలు మూసివేయబడ్డాయి మరియు యజమానులు ఈ ఆస్తులపై ఎటువంటి ఆదాయాన్ని పొందడం లేదు. ఈ సమయంలో మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాలు ఆస్తిపన్ను 50% వరకు తగ్గించాయి. ఈ సంవత్సరం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత అధ్వాన్నంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు మరియు వారు ప్రపంచ మాంద్యాన్ని ఆశిస్తున్నారు.

కోవిడ్ మహమ్మారి ఇంకా ముగియలేదు మరియు 2వ మరియు 3 వ వైరస్ యొక్క వైవిధ్యాలు ప్రపంచాన్ని భయపెడుతున్నాయి.

కోవిడ్-19 మరియు ఉద్యోగులతో సహ ఇతర రంగాల ప్రభావంతో తక్కువ వ్యాపార కార్యకలాపాల కారణంగా మెజారిటీ వ్యాపార సంస్థలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. ఈ పెరుగుదల గరిష్టంగా 20% వరకు ఉంటుందని మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చినప్పటికీ, ప్రజలు అదనపు పన్నులు చెల్లించే స్థితిలో లేరు.

డిసెంబర్ 9 న తదుపరి నోటిఫికేషన్లో 2021 జనవరి 1 న ప్రజల అభిప్రాయం కోసం పిలుస్తామని ప్రభుత్వం తెలియజేసింది, కాని ఇప్పటివరకు ప్రతిపాదిత రేట్లతో అటువంటి నోటిఫికేషన్ మునిసిపాలిటీలు లేదా ప్రభుత్వం ఇవ్వలేదు. విసిసిఐ వాటాదారుల యొక్క అన్ని విభాగాలను సంప్రదించి, ఆర్‌డబ్ల్యుఎలు, పన్ను చెల్లింపుదారుల ఫోరమ్‌లు, ఆస్తి యజమానులు, ప్రముఖ వ్యాపార సంస్థలు మరియు సాధారణ ప్రజలతో చర్చలు జరిపింది. ఆస్తిపన్ను నిర్ణయించడానికి ప్రతి ఒక్కరూ మూలధన విలువ వ్యవస్థను వ్యతిరేకిస్తున్నారు. అద్దె విలువ వ్యవస్థను కొనసాగించాలని, 2022 ఏప్రిల్ నుండి ఆస్తిపన్ను 10% మించకుండా పరిగణించాలని మేము గౌరవ ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తున్నాము. మార్కెట్ విలువతో పాటు ప్రతి సంవత్సరం ఆస్తిపన్ను పెంచవద్దని గౌరవ ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తున్నాము.

రెండు రాష్ట్రాలు మాత్రమే క్యాపిటల్ వాల్యూ సిస్టమ్‌ను అనుసరిస్తున్నాయని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి విసిసిఐ కూడా తీసుకురావాలని కోరుకుంటుంది. గత 10 సంవత్సరాల నుండి ఇతర రాష్ట్రాలు దీనిని అనుసరించలేదు. ఆ రాష్ట్రాల్లో కూడా ప్రజలు ఆ వ్యవస్థ పట్ల సంతోషంగా లేరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆస్తుల మార్కెట్ విలువను పెంచుతోంది. గత పదేళ్లలో ప్రభుత్వం మన రాష్ట్రంలో మార్కెట్ విలువను 5-10 రెట్లు పెంచింది. మేము మూలధన విలువ వ్యవస్థను ఉపయోగిస్తుంటే, గత 10 సంవత్సరాల్లో ఆస్తి పన్ను 10 రెట్లు పెరిగింది, ఇది ఆస్తి యజమానిపై భరించలేని భారం అయ్యేది. ప్రజల ఆందోళనలను అర్థం చేసుకోవాలని మరియు ఆస్తిపన్ను నిర్ణయించడానికి అద్దె విలువ వ్యవస్థతో కొనసాగాలని మరియు 2021 ఏప్రిల్ నుండి ఆస్తిపన్ను పెంచే నిర్ణయాన్ని వాయిదా వేయాలని విసిసిఐ మరియు ఆంధ్రప్రదేశ్ పౌరులు గౌరవ ముఖ్యమంత్రిని వినయంగా కోరుతున్నారు.

## ఎన్నికలకు సిద్ధం కండి..

### టీడీపీ మండలాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు

గొలుగొండ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ కార్యకర్తలు సిద్ధం కావాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని నర్సీపట్నం మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. శనివారం జోగంపేటలోని తన ఇంటి వద్ద జరిగిన మండల స్థాయి టీడీపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మూడో విడతలో గొలుగొండ మండలంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 27పంచాయతీలలో కార్యకర్తలంతా సిద్ధమై టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రతి పంచాయతీలోనూ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో...

మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, మండల పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సుర్ల సీతారామమూర్తి, మాజీ కోపరేటివ్ చైర్మన్ పెట్ల నారాయణమూర్తి, పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

నాతవరం : నాతవరం మండలంలో రానున్న వేసవి కాలంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేశ్వరి తెలిపారు. శనివారం నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు పంపు ఆపరేటర్లు, పర్యవేక్షణ అధికారులతో మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో మంచినీటి కొరత లేకుండా ప్రణాళికను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

మంచినీటి పథకాలకు సంబంధించిన వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ క్లోరినేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ యాద గిరీశ్వరావు మాట్లాడుతూ తాగునీటి సౌకర్యం కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## వైసీపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

భీమున్నిపట్నం : ఎంపిడిఓ కార్యాలయం లో భారత్ దేశం గర్వించదగ్గ స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శనివారం భీమిలి వై.సి.పి 3వార్డ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి. షణ్ముఖ రావు, అల్లిపిల్లి. నర్సింగరావు,వి.కొండబాబు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి,కొండ్రు రామ సూరప్పడు, జి.మధునాయుడు, అప్పికొండ అప్పలనాయుడు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, సి.హెచ్.గౌరి నాయుడు,బాకీ రమణ జి.సన్యాసిరావు, డి. దుర్గా రెడ్డి, కె.రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాకు విశేష స్పందన

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు. డెక్కన్ క్రానికల్ నిర్వహించిన జాబ్ మేళాకు 562 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. వారిలో 140 మంది ఎంపికైనట్టు తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రెండు లక్షల రూపాయలు జీతంగా పొందుతారని తెలిఅపరు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG
'e' Procurement Tender Notice No.44/2020-21/EE-III(WS)/DB-III Dt:20-01-2021
1 No. of Works :1 Nos Providing drinking water arrangements for COVID-19
2 Value of Works (LCV) : Rs.3.16 Lakhs
3 Down Loading Starting Date : 21-01-2021 @ 2.00 PM
4 Down Loading Ending Date : 20-01-2021 @ 3.00 PM
5 Last date of Bid submission : 20-01-2021 @ 4.00 PM
6 Date of Opening of Tender : 28-01-2021 @ 4.01 PM
Noted:- or any other details required in respect of above tender notice, please contact EE-III(WS) before applying for tender schedules and visit.vsp @ www.apeprocurement.gov.in.
EE-III(WS)

# 700 కోట్లతో విశాఖ దక్షిణంలో అభివృద్ధి ప్రతిపాదనలు

## జివియంసి కమిషనర్ సృజన, అధికారులతో ఎమ్మెల్యే వాసుపల్లి సమావేశం



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తమ సమస్యలుగా భావించి పరిష్కారించే దిశగా పనిచేస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ సృజన మరియు అధికారులతో ఎమ్మెల్యే వాసుపల్లి జీవీఎంసీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రధానంగా ప్రజల్లో వచ్చిన సమస్యల్లో (1) ఏపీఈపిడిసీఎల్ అండర్ గ్రౌండ్ కేబ్లింగ్ పను వల్ల చాలా వరకు రోడ్లు తవ్వేసి అసంపూర్తిగా రోడ్ల మధ్యలో డెబ్రెస్ క్లియర్ చేయకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడటం తో పాటు ప్రమాదాలకు గురౌతున్నారని; (2) పాత నగరం కావున కాలువలు మరియు గెడ్డలు ప్రతీ రోజు క్లీనింగ్ చేయాలని, (3) ముఖ్యంగా అనేక కమ్యూనిటీ హాల్స్ సచివాలయాలకు ఇవ్వటం వలన కమ్యూనిటీ ఆధారంగా చిన్న చిన్న కార్యకలాపాలు చేపట్టుటకు అదనంగా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని; (4) 39 వార్డ్ షాదీఖానా వెనుక ఖాళీ స్థలం లో, ఫెర్రీ రోడ్ లో, ఎమ్.జి.ఎమ్ హై స్కూల్ వెనుక ఖాళీ స్థలంలో జి+3 కమ్యూనిటీ హాల్స్ లో గ్రౌండ్ మరియు 1 ఫ్లోర్ లో కళ్యాణమండపం, 2వ ఫ్లోర్ లో స్కిల్డ్ డెవలప్మెంట్ కొరకు మరియు 3వ ఫ్లోర్ లో కమ్యూనిటీ వాళ్లకు (5) పూర్తిగా పాడైన రోడ్స్, (6) కాలువలు పుననిర్మించాలని, (7) ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని, (8)ఇంతకు ముందు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్స్ లో అదనంగా జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని, (9) నెహ్రూ బజార్ రెనోవేషన్ కొరకు రూ..20.00 కోట్లు, (10) ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియం అభివృద్ధి కి రూ.50.00 కోట్లు, (11) హ్యాకర్స్ జోన్ కొరకు జనతా బజార్ పుననిర్మించటానికి (12) రూ..20.00కోట్లు, జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 60అడుగుల రోడ్ విస్తరణకు రూ.200 కోట్లు, (13) సత్యనారాయణ స్వామి వారి ఆలయ ఘాట్ రోడ్డులో పూర్తి చేయడానికి (14) రూ.2.00కోట్లు, హెరిటేజ్ బిల్డింగ్స్ క్వీన్ మేరీ & సెంట్ ఏలోయీసిస్ హై స్కూల్స్ రెనోవేషన్, (15) జగదాంబ టౌన్ కొత్త రోడ్, జ్ఞానాపురం, చెంగలరావుపేట, అల్లిపురం, భీంనగర్ లో ఉన్న స్మశాన వాటికలు, (16) ధోభీఖానాలు, (17) రామకృష్ణ రైతు బజార్ లో ఆకు కూరలు అమ్ముకునే వారికి షాప్స్ ఎల్లోట్మెంట్ కొరకు (18) మంచి నీరు కుళాయిలు కంట్రోల్ ట్యాప్ వేయాలని (నిలువ చేసుకొనుటకు స్టోరేజ్ కెపాసిటీ లేకపోవటం వల్ల నీరు వృధాగా పోతుందని), (19) కొన్ని స్లం ఏరియాలు రంగిరేజు వీధి, రెల్లి వీధి, ప్రసాద్ గార్డెన్స్, బుక్కా వీధి, చిలకపేట, మంతావారి వీధి, కొబ్బరితోట, బుపేష్ నగర్, అల్లిపురం, జాలారిపేట వీధుల్లో ప్రతీ రోజు కాలువలు క్లీనింగ్ చేయాలని, (20) మునిసిపల్ స్టేడియం బయట ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని, (21) కింగ్ జార్జ్ హాస్పిటల్ లో బయో మెట్రిక్ వేస్టేజీ, శానిటేషన్, వాడిన ఇంజక్షన్స్ ప్రతీ రోజు క్లీనింగ్ చేయాలని, కాంపౌండ్ వాల్ పుననిర్మించాలని కోరారు. ఈ జీవీఎంసీ సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి తో పాటు జీవీఎంసీ కమిషనర్ సృజన, వెంకటేశ్వర్లు, ఎస్ఈ శాంసన్ రాజు, సీసీపీ విద్యులత, యూసీడి పీడీ శ్రీనివాసరావు, జెడ్సీ-3 ఫణిరామ్ జెడ్సీ-2, శ్రీనివాస్, జెడ్సీ-4 సింహాచలం మరియు ఏసీపీ అమ్మాజీ లతో పాటు సౌత్ వార్డ్ ప్రెసిడెంట్స్,వార్డ్ కార్పోరేటర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు.

## బీచ్‌రోడ్డులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో శనివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు బీచ్ రోడ్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కి ఎంతో ఉన్నతమైన స్థానాన్ని కల్పిస్తూ ఆయన జన్మదినాన్ని పరాక్రమ దివస్ గా ఏర్పాటు చేయగా, మన రాష్ట్ర ప్రభుత్వ తీరు మాత్రం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను అవమానించే విధంగా ఉందని, నిన్నటి రోజున భారతీయ జనతా యువమోర్చ నాయకులు నేతాజీ జయంతిని గుర్తుచేస్తూ జీవీఎంసీ జోనల్ కమిషనర్ కు నేతాజీ విగ్రహాన్ని శుభ్రపరచాలని కోరినా కూడా వారు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో, బీజేపీ శ్రేణులు నేతాజీ విగ్రహాన్ని శుభ్రపరచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారని తెలిపారు. గాంధీ యొక్క అహింసా వాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని భావించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ రెండో ప్రపంచ యుద్ధ సమయం(1942)లో 'ఆజాద్ హింద్ ఫౌజ్' పేరుతో ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ)ని ఏర్పాటు చేశారు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరిచారు అని రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జగపతి రాజా బహదూర్, దిలీప్ వర్మ, చక్రవర్తి, బోగాది స్వామి నాయుడు, వసంత్ వర్మ, యువమోర్చ నాయకులు కాళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : టీడీపీ జాతీయ కార్య దర్శి, నారా లోకేష్ 37వ జన్మదినం సందర్భంగా టీడీపీ కార్యాలయం లో రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు మరియు డివిజన్ ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ పార్టీలో తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. చిన్న వయసులోనే తండ్రి నారా చంద్ర బాబు నాయుడు మంత్రివర్గంలో ఐటి శాఖామంత్రిగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఎల్ల ప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్న నాయకుడు మన లోకేష్ అని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు చురకల రమణ, కాసరపు నాగ రాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, వాడమొదలు సత్యారావు, వియ్యపు పోతురాజు, ఊళ్ళ దుర్గారావు, దాసరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



**నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి పురస్కరిచుకొని విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ సంద ర్భముగా సుభాష్ చంద్రబోస్ చిత్ర పాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పల్లా శ్రీనివాసరావు, చోడే వెంకట పట్టాభిరామ్, వానపల్లి రవి కుమార్, లొడగల కృష్ణ, నక్కా కనక రాజు, కాళ్ళ శంకర్, ఎస్. వి. రమణ, రామిరెడ్డి, సవిలి సతీష్ కుమార్, నాగోతి శివాజీ, సారిపల్లి మహేష్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

## మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా....

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విశాఖ పట్నం లోని తన క్యాంప్ కార్యాలయం నందు కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుక జరిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పోతన్న రెడ్డి, గొలగాని పోలరావు, బురిడి హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా భక్తి పెంపొందించు కోవాలి

**బీసీ సెల్ అధ్యక్షులు కొటానరాము**



సబ్బవరం : ప్రజలంతా భక్తి భావం పెంపొందిచుకోవాలని %దీజ% సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు మండలంలో మేజర్ పంచాయతీ లో భాగమైన ఆదిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం శ్రీ రాముల వారి తీర్థ మహోత్సవం జరిగింది ఈ తీర్థ మహోత్సవం లో వైసీపీ నాయకులు కొటాన రాము ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా శ్రీ రాముల వారిని దర్శించుకొని భక్తితో పూజలు జరిపారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం తో మెలగాలని ప్రజలను కోరారు భక్తి భావం ఉన్నపుడే సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు ఈ తీర్థమహోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు జరిగాయి మండల స్థాయి షటిల్,వాలీబాల్ పోటీలు,కోలాటం పోటీలు జరిగాయి మూడు పోటీలలో ప్రధమ,ద్వితీయ, తృతీయ పోటీలు కమిటీ వారు నిర్వహించారు. పోటీలలో గెలిపొందిన పురుషులకు కమిటీ వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కొటాన కోటయ్య, కొటాన అప్పారావు,గొంప దేముడు,బైలపూడి దేముడు,కొటాన కృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం



అచ్యుతాపురం : యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం వస్తుందని యోగా గురువు బుద్ద సూర్యనారాయణ అన్నారు. శనివారం హరిపాలెం - అందాలపల్లి వాకర్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ఆవరణలో యోగా గురువు బుద్ద సూర్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాండ్రేగుల సూర్యనారాయణ, కె.బాపు నాయుడు, శరగడం కన్నంనాయుడు, గాలి అప్పారావు, కర్రి వీరునాయుడు, బుద్ద కృష్ణ, కర్రి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం



భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు భవిష్యత్ అవగాహనా కార్యక్రమం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విభాగాధిపతి పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.యు డైరెక్టర్ (పిహెచ్ డి) డా.ఎం.వి.ఆర్ రాజు,సెంటర్ ఫర్ సైకలాజికల్ అసెస్మెంట్ అండ్ కౌన్సెలింగ్ లు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తమ భవిష్యత్తు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలనీ చదువులోను, ఆటలలోను శ్రద్ధ చూపాలని కోరారు. కళాశాల డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో కష్టపడి చదివితే భవిష్యత్తులో సుఖపడతారనీ తెలిపారు.

## 66వార్డులో జోన్-5 జెడ్సీ శ్రీధర్ పర్యటన



గాజువాక : 66వ వార్డు కైలాస్ నగర్ లో జోన్-5జెడ్సీ శ్రీధర్ శనివారం పర్యటించారు.

స్వచ్ఛ భారత్-స్వచ్ఛ పర్యవేక్షణలో భాగంగా కైలాశనగర్ లో జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ శ్రీధర్ పర్యటించి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. చెత్త-చెదరాలు జీవీఎంసీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో వేయాలని కోరారు. వార్డులో ఉన్న సమస్యలు డ్రైనేజీ, వీధిలైట్లు, ముఖ్యంగా యు సి డి వల్ల రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం చాలా ఇబ్బంది గా మారిందని స్థానికులు తెలిపగా, సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ...

వార్డు సెక్రటరీ కుప్పిలి సత్యనారాయణ, శ్రీ వినాయక హౌసింగ్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం వేణుగోపాల రావు, బి సి సెల్ అధ్యక్షులు కర్రి జగన్మోహన్, కమిటీ సభ్యులు భాష్యం త్రినాధ్, అప్పారావు, రాం బాబు, సాంబమూర్తి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన




పాడేరు : హుకుంపేట మండలం తిగలవలస పంచాయతి కామయ్యా పేట గ్రామంలో శనివారం విశాఖపట్నం రోటరీ క్లబ్, అమెరికా ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర మెడికల్ కాలేజి వారు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.వైద్య శిబిరంలో 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శివ, వైద్యులు డా..రాకేష్, రాజశేఖర్, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# విశాఖ దక్షిణంలో వైకాపా లో భారీ చేరికలు

- సీఎం జగన్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు
- దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సారథ్యంలో పార్టీ కోసం కష్టించి పని చేస్తాం.



జగదాంబ : 44పాత/41కొత్త వార్డ్ మైనారిటీ లీడర్ సయ్యద్ నర్గీస్, ( మాజీ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్-2సార్లు, స్టేట్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, స్టేట్ మైనారిటీ ప్రచార కమిటీ, అర్బన్ ట్రెజరర్, అర్బన్ జిల్లా డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్), టీడీపీ అర్బన్ జిల్లా డాక్టర్ సెల్ ప్రెసిడెంట్ డా.దిగుమర్తి ఉదయ్ కుమార్, ( అనిల్ నీలుకొండ లో ప్రొఫెసర్, ఈసీ మెంబర్ ఇండియన్ ఆర్థోడేంటిక్ సొసైటీ, గ్లోబల్ అవార్డ్ గ్రహీత, బెస్ట్ డాక్టర్ అవార్డ్ గ్రహీత)22పాత/37 కొత్త వార్డ్ టీడీపీ మాజీ వార్డ్ ప్రెసిడెంట్ చింతపల్లి అమ్మోరు ( 4సార్లు ప్రెసిడెంట్) & గనగళ్ల రామరాజులి సీనియర్ నాయకుడు తో పాటు 12గురు బూత్ ప్రెసిడెంట్స్ & 24వార్డ్ సీనియర్ నాయకులు టేకి ప్రసాద్, చిన్నికృష్ణ తో 04బూత్ ప్రెసిడెంట్స్ ఎల్ ఐ సీ బిల్డింగ్ హ్యాకర్స్ రాజారెడ్డి మరియు కమిటీ 90టీడీపీ సీనియర్ నాయకులు ఫిషింగ్ హార్బర్ అసోసియేషన్ నాయకులు నర్సింగ్, బుజ్జి, లతో పాటు 30మంది టీడీపీ కార్యకర్తలు, 27పాత/31వార్డ్ కొత్త మాజీ టీడీపీ వార్డ్ ప్రెసిడెంట్ బంటుపల్లి ధనలక్ష్మి మరియు 29పాత/34 కొత్త వార్డ్ గద్దిపిల్లి అప్పన్న, మాసేను, వాసుపల్లి నారాయణ రావు తో సహా 04బూత్ ప్రెసిడెంట్స్ 23పాత/36 కొత్త వార్డ్ టీడీపీ నుండి 03 బూత్ ప్రెసిడెంట్స్ త్రినాధ్, సత్యం, సత్య మరియు 21 పాత/30కొత్త వార్డ్ పెందుర్తి వెంకట్ రావు తో పాటు 06బూత్ ప్రెసిడెంట్స్ 28 పాత/33కొత్త వార్డ్ ఎస్.సి నాయకురాలు లక్ష్మీకాంతం, చంద్రకళ తో పాటు 30టీడీపీ కార్యకర్తలు, 44పాత/41కొత్త వార్డ్ 05బూత్ ప్రెసిడెంట్స్, 10 సీనియర్ నాయకులతోలి సహా మొత్తం 6వార్డులలో 900 మంది టీడీపీ కార్యకర్తలు మరియు 2700మంది శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైస్సార్సీపీ లో భారీ సంఖ్యలో చేరారు. జిల్లా పరిషద్ దగ్గర అంకోసా ఫంక్షన్ హాల్ లో విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో 60మంది టీడీపీ బూత్ ప్రెసిడెంట్స్ %డ% 1200 సీనియర్ నాయకులు & కార్యకర్తలు, 180 మంది జనసేన యూత్ తో సహా 2700మంది పశ్రేయోభిలాషులు సీఎం వై.ఎస్ జగన్ సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పనితీరును మెచ్చి టీడీపీ నుండి వైస్సార్సీపీ లో 20 వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, 27వార్డ్ ప్రెసిడెంట్ %డ% కార్పొరేటర్ అభ్యర్థి బత్తిన నాగరాజు , 23 వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కొప్పుల వెంకట రావు, 22వార్డ్ ప్రెసిడెంట్ నోళ్ల పోతు రాజు, వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి వడ్డాది రాజు, ఎస్.సి యూత్ నాయకుడు అశోక్ మరియు 44వార్డ్ ప్రెసిడెంట్ మైఖేల్ రాజు & వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఫాతిమా రాణి , 29 వార్డ్ ప్రెసిడెంట్ తోట పద్మావతిలి , 21వార్డ్ ప్రెసిడెంట్ దసమంతుల మాణిక్యాల రావు, వారి ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో లో స్టేట్ బిసి డైరెక్టర్స్ సబీర బేగం, మోహన్ బాబు, రాష్ట్ర కమిటీ, సిటీ కమిటీ నాయకులు, వార్డ్ ప్రెసిడెంట్స్, కార్పొరేటర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.







భీమునిపట్నం పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో సుమారు 8 వేల మద్యం బాటిల్స్ ను పట్టుకున్న భీమిలి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.

# కవి సమయం

## పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచ్చల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : ఏకాదశి రా.9.38; రోహిణి రా.11.11; వ.మ.2.24ల 4.09; వ.తె.5.15ల | ఆదివారం 24-01-2021

a **మేషం** : ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. b **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. d **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. e **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. f **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. g **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. h **వృశ్చికం** : రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. i **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. j **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. k **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. L **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠు వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



# ఆలూఫ్లోరైడ్ కంపెనీలో ప్రమాదవశాత్తు కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం





ములగాడ: కాంట్రాక్ట్ కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్న బమ్మిడి వాసు(50) ప్రమాదవశాత్తు దుర్మరణం పాలయ్యాడు. మింది గ్రామంలలో ఉన్న ఆలూఫ్లోరైడ్ కంపెనీలో శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. గాజువాక పోలీసులు, తోటికార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.... 59వార్డ్ హిమాచల్ నగర్లో నివాసం ఉంటున్న బమ్మిడి వాసు ఆలూఫ్లోరైడ్ కంపెనీలో సబ్ కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్న కుమారుడు వీర మోహన క్రిష్ణ అలియాస్ నాగరాజు వద్ద కాంట్రాక్టు కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులలో భాగంగా ఒక ఇనుప రాడ్ ను తొలిగిస్తుండగా ప్రమాదవశాత్తు బ్లోయిర్ లో పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తోటి కార్మికులు యాజమాన్యానికి తెలియపర్చగా ,యాజమాన్యం గాజువాక పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పరవంతమయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె జి హెచ్ కి తరలించారు. మృతుడికి భార్య కళావతి, కుమారుడు ఉన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాజువాక ఎస్ ఐ గణేష్ తెలిపారు. కాగా జరిగిన సంఘటన వద్దకు చేరుకున్న ములగాడ తహశీల్దార్ రమామణి, 59,60 వార్డుల వైకాపా కార్పొరేటర్ అభ్యర్థులు పుల్రి సురేష్ యాదవ్, పి. వి. సురేష్ లు మృతుడి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని, యాజమాన్యంతో, మాట్లాడి తగిన న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళా విజయప్రసాద్ చొరవ తో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కుటుంబానికి న్యాయం జరిగిలా కృషి చేస్తామని తెలిపారు.

# ఇళ్ళు లేని దళితులకు గృహావసతి కల్పించాలని వినతి



గాజువాక : ఇళ్ళు లేని దళితులకు గృహావసతి కల్పించాలని గాజువాక వైకాపా ఇన్చార్జ్ దేవన్ రెడ్డి కి మహిళా నేత రోజారాణి వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం వైకాపా క్యాంప్ కార్యాలయంలో దేవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం లో ఎస్సి కులానికి హౌస్ లేనటు వంటి వాళ్లకి వసతి కల్పించా మని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. గాజువాక మహిళలందరికీ వివిధ పదవులు కూడా కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మారంపూడి పరదేశి, ధర్మాలు శీను పాల్గొన్నారు.

# నేతాజీకి ఘన నివాళి



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6వ వార్డు చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద శనివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సీపీ నేతల అధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం చేశారాని, యువతలో దేశభక్తిని రగిలించాడన్నారు. జైహింద్ నినాదంతో దేశాన్ని ఒక్కతాటిపై నిలిపాడని కొనియాడారు. బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు నేతాజీ అని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో....

నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, పిళ్లా కృష్ణంనాయుడు, పిళ్లా లక్ష్మణ, పిళ్లా అప్పన్న, పి.వి.రమణమూర్తి, పోతిన రాంబాబు, పిళ్లా రామా రావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డిప గ్రామంలో దళితులను అరెస్టు చేయడం అన్యాయం

## దళిత వేదిక రాష్ట్ర కన్వీనర్ వి.ప్రసాద్ ఆవేదన



నర్సీపట్నం : వడ్డిప గ్రామంలో దళితులను అరెస్టు చేయడం రిమాండ్కు పంపించడం చాలా దారుణమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర కన్వీనర్ వి ప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో విశాఖ జిల్లా లో రోలుగుంట మండలం లో రోలుగుంట పోలీస్టేషన్ వద్ద అరెస్టు కాబడిన దళిత యువకులు అచ్చిరాజు(డాక్ యార్డ్) రమణ (ఆర్టీసీ) నూకరాజు (బాదితుడు)ఈశ్వర్ లను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డిప గ్రామంలో దళిత కాలనీ పై విచ్చలవిడిగా ఒక ఇంటిపై దాడి చేసి, వారిని కాకుండా గాయ పరచబడిన వారిని కూడా అరెస్టు చేయడం అన్యాయమైన చర్య అని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా హోంమంత్రి ద్రుష్టి కి తీసుకెళ్తామని అన్నారు. విశాఖ జిల్లా నాయకులు అనిల్ కుమార్, వీరితో పాటు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి యమ్ అప్పలరాజు బాధితులను పరామర్శించారు.

# చేతుల పరిశుభ్రతపై అవగాహన



గొలుగొండ : కిషోర్ బాలికల దినోత్సవం సందర్భంగా శనవారం గొలుగొండ మండలం నర్సింగబిల్లి, చీడిగుమ్మల, పోలవరం అంగన్వాడీ పరిధిలో స్కూల్ పిల్లలకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ బాలికలు బాలింతలకు గర్భిణీలకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు సత్యకుమారి, సత్య, ఘాటీలు, రాజేశ్వరి, మహిళా సంరక్షణ కార్యదర్శి బిందు, ఆశాలు చిట్టెమ్మ, వరలక్ష్మి, మాతమ్మా పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు పేరు నమోదు చేసుకోవాలి



మద్దిలపాలెం : అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్లో గల కెఆర్ఎం కాలనీ-1 అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో శిరీష ఆదేశాల మేరకు సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్లో భాగంగా ఎర్లీ రిజిస్ట్రేషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్త ఏడబ్లూడబ్ల్యూ ఆర్.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ గర్భవతి అని తెలియగానే అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని, మాతా శిశుమరణాలు తగ్గించుకోవాలని, అంగన్వాడీ సర్వీసెస్ అందుకొని గర్భవతి తీసుకొని, గర్భవతి అదనపు ఆహారంగా దీన్ని తిని, తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఇంటింటికి నాణ్యమైన బియ్యం సరఫరా





గోపాలపట్నం : ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికి అందాలనె ధ్యేయంతొనె ప్రభుత్వం పనిచేస్తుందని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ బెహరాభాస్కర్రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికి బియ్యం సరఫరా కార్యక్రమంలో బాగంగా తొంబైరెండవ వార్డు ఇందిరానగర్ లొ రేషన్ సరపరా వాహనాన్ని భాస్కర్రావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో....

గొవిందు సరోజిని అభిరామ్ కన్నారావు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'శోభాయాత్ర'ను జయప్రదం చేయండి

## - గాజువాక బీజేపీ కోఆర్డినేటర్ కరణం రెడ్డి నరసింగరావు



గాజువాక : నేడు గాజువాక ఆర్టీసీ బస్ డిపో నుండి ఉదయం 9.30 గం.లకు అయోద్య శ్రీరామనందిర నిర్మాణ నిధి సమర్పణ శోభా యాత్రను పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో జరగనుందని,దీనిని ప్రజలు జయప్రదం చేయాలని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు కోరారు. అన్ని ప్రాంతాల భక్తులకు సూచనలు చేస్తూ పాతగాజువాక, కణితి రోడ్డు వంటిల్లు జం., చినగంట్యాడ శ్రీకృష్ణ దేవ రాయ కూడలి, తహసీల్దారు కార్యాలయ కూడలి , కూర్మన్నపాలెం మీదుగా ఉక్కు టౌన్ షిప్ లో త్రిశక్తి ఆలయం వరకు యాత్ర కొనసాగుతుందని కెఎన్ఆర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కే.ఎన్.ఆర్ చెప్పారు. శనివారం స్వామీజీ వ్యక్తిగత సహాయకులు సంతోష్ స్వామీ, యర్రా.నాగేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ నుండి శ్రీనివాసరావు తదితరులు ఆలయ ప్రాంగణని పరిశీలించి, ఏర్పాట్లను పర్యవేక్షించారని కెఎన్ఆర్ తెలిపారు.

# రాజీ మార్గంలో కేసులు పరిష్కారం..



పాడేరు : మండల కేంద్రంలో గల స్థానిక ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డా. కె.శారదా ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కోర్టు పరిధిలో గత కొంతకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న 6 కేసులలో 2 కేసులను రాజీ మార్గంలో పరిష్కారం చేశారు.

అలాగే మరో నాలుగు కేసులు ముద్దాయిలు నేరం ఒప్పుకోవటంతో 7500 రూపా యలు జరిమాన విధించారు..ఈ కార్య క్రమంలో కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.రమేష్, న్యాయవాదులు టి ప్రసాద్ నాయుడు, సింహచలం, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆర్టిసి, రైల్వే ప్రయాణ పాసులు అందజేత




భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ కలిగొట్ల శ్రీ రామ చంద్ర మూర్తి ఆర్థిక సహాయంతో ఆనంద పురం మండలం వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో సుమారు 130 మంది దివ్యాం గులకు ఆర్టిసి మరియు రైల్వే ప్రయాణ పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద పురం మండలం వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామినాయుడు , మద్దిలపాలెం ఆర్టీసీ డిపో అధికారులు, మండల అధ్యకు డు దేముడు, జీ.వి.భాస్కర్రావు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో 'నేతాజీ' జయంతి కార్యక్రమం





పెద్దాపురం : రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల ఆవరణలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ప్రొఫెసర్ సంతానం పుష్పమాల వేసి సెల్యూట్ చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ, 'నాకు రక్తాన్ని ఇవ్వండి. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అంటూ స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారని "సాయుధ పోరాటమే ధ్యేయమని నమ్మి స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని, ఆయన వర్ధంతి లేని మహావీరుడు అని కొనియాడారు.శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. విజయ్ ప్రకాష్ ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తన 23వ ఏటనే భారత జాతీయ కాంగ్రెస్ లో సభ్యుడిగా చేరిన నేతాజీ బ్రిటాష్ వారి ఆధిపత్యాన్ని అణిచివేయడానికి 20 సంవత్సరాలు పోరాడి సాధించారని, ప్రతీ విద్యార్థి కూడా ఆయన పట్టుదలను ఆదర్శంగా తీసుకొని తాము అనుకున్న ఉన్నత స్థానాలను అధిరోహించాలని తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ అకడమిక్ %డ% కల్చరల్, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ సహకారంతో రూపొం దించిన పోస్టర్ ను అసిస్టెంట్ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ (విజిలెన్సు మరియు ఎన్ఫోర్స్మెంట్) జి.స్వరూపారాణి ఎంవీపీ కాలనీలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సాధికార బాలికలు సాధికార సమాజం పేరుతొ రూపొందించిన ఈ పోస్టర్లో అమ్మాయి లను మాట్లాడ నిద్దాం, బాలురతో కూడా ఇంటి పని చేయిద్దాం, బాల్య వివాహాలను వొద్దని చెబుదాం, బడికి వెళదాం అనే నాలుగు అంశాలను ప్రచారం చేస్తూ పోస్టర్ను రూపొందించడం అభినందనీయం అని ఎస్పీ అన్నారు. ప్రభుత్వం 2008 సంవత్సరం నుంచి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తోందని , కోవిద్ అనంతరం బాలికల హక్కులకు అనేక రూపాలలో విఘాతం కలుగుతున్నందున వారిని చైతన్య పరచ వలసిన అవసరం ఉందని విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ కార్యదర్శి బి. హరి అన్నారు.

ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో ప్రతినిధులు కె .జ్యోతి, సీఫా ట్రస్ట్ ప్రతినిధి సౌవిక్, వైజాగ్ ప్రతినిధులు సత్య, సి ఆర్ డి ఎస్ ప్రతినిధి ఏ . ఎస్. విక్రమ్, ధరణి సంస్థ ప్రతినిధి ఏ.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# భద్రత చర్యలు పాటించక పోవడం వలనే ప్రమాదాలు



ములగాడ : సంస్థ లో పనిచేస్తున్న కార్మికులకు సరైన భద్రత చర్యలు పాటించక పోవడం వలనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రమాదలల్లో కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసుపోతున్నాయని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు ఆరోపించారు. శనివారం తెల్లవారుజామున జీవీఎంసీ 58 వ వార్డులో ములగాడ (మింది)లో ఉన్న ఆలు ఫ్లోరైడ్ కంపెనీ లో 59 వ వార్డ్ లో నివసిస్తున్న హిమాచల్ నగర్ వాస్తవ్యులు బొమిడి వాసు (48) అనే కాంట్రాక్టు కార్మికుడు ప్రమాదవశాత్తు బాయిలర్ బ్లోయర్ లో పడి మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గణబాబు వెంటనే కంపెని యాజమాన్యంతో మాట్లాడి సంఘటన జరిగిన తీరుని ఆడిగితెలుసుకున్నారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యాలు సేఫ్టీ ప్రికాసన్స్ పాటించకపోవడం వలనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ,పొల్యూషన్ తీవ్రతకుడా ఎక్కువగా ఉందని వాటి అన్నిటి పైన పరిశ్రామికప్రాంతంలో వుండే కంపెనీలు అన్ని కూడా పొల్యూషన్ పై దృష్టి సారించి



ప్రజలకు ఎటువంటి ఇబంది పడకుండా చూడాల్సిన బాధ్యత ఈ యజమాన్యాలపై ఉందని తెలిపారు. చనిపోయిన వ్యక్తికి 20లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తున్నటు ఆలోఫ్లోరైడ్ కంపెనీ యాజమాన్యం తెలిపిందని, ఎంత డబ్బులు ఇచ్చిన పోయిన ప్రాణం తిరిగిరాదని ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి తెలిపారు. ఎమ్మెల్యే గణబాబు వెంట స్థానిక 58వ వార్డ్ తెదేపా ప్రధానకార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్ , జిల్లా తెలుగుదేశం యువత ఉపాధ్యక్షులు రామ్మోహన్ నాయుడు,గల్లా చిన్న ,జోజి, మితిరెడ్డి శంకర్,టీ ఎన్ టి యు సి నాయకులు నక్క లక్ష్మణ్ రావుగారు, గొందేసి రాజేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# రైతులు పోరాటానికి సిఐటియు మద్దతు

## - మూడు రోజులపాటు బైక్ ర్యాలీలు



దేవరాపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను, రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సి ఐ టి యు ,డిఫ్న్స్ కో,ఆర్డినేషన్ కమిటీ రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు అద్వర్యంలో దేశ రాజధానిలో నూతన వ్యవసాయ చట్టాలును రద్దుచేయాలని రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఈ 24 న ఆదివారం నుండి మూడు రోజులు పాటు స్కూటర్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి డి. వెంకన్న పేర్కొన్నారు. శనివారం నాడు వాలాబు పంచాయతీ లో గిరిజన రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేసిన అనంతరం వారు మాట్లాడారు. నూతన వ్యవసాయ చట్టాలును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తూ దేశరాజధాని ఢిల్లీలో రైతులు పెద్దఎత్తున ఆందోళన చేస్తూ ఉంటే కేంద్రప్రభుత్వానికి కనిపించలేదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు సైతం జోక్యం చేసుకొని కేంధ్రప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ నూతన వ్యవసాయ చట్టాలును నిలుపుదల చేయాలంటూ కమిటీ వేయడం జరిందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తు 18 నెలలు పాటు చట్టాలు వాయిదా వేస్తామని రైతులు ఉద్యమాన్ని నీరు గార్చా చా లని చూస్తుందని సుప్రీంకోర్టు చట్టాలను నిలుపుదల చేస్తూ స్టే ఇస్తే కేంద్రప్రభుత్వం 18 నెలలు వాయిదా వేస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. దీనికి కేంధ్రప్రభుత్వం మొండి వైఖరికి తగినమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నూతన వ్యవసాయచట్టాలును రద్దు,చేయాలని దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారని దీనికి ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. పోరాటాలుకు మద్దతుగా గ్రామాలు వారిగా ఆందోళన లో బాగస్వామ్యంకావాలని కోరారు. దీనికి మద్దతుగా 24,25,26,మూడు రోజులు పాటు సిఐటియు డిఫేన్స్ కో ఆర్డినేషన్ కమిటీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు అద్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న ట్లు వెంకన్న తెలిపారు. ఈ ర్యాలి 24 న ఎన్ఏడి కోత్తరోడ్డులో ప్రారంభం అయి కె. కోటపాడు మీదుగా దేవరాపల్లి చేరుకోని 25 న చీడికాడ, మాడుగుల మీదుగా చోడవరం, 26 న అనకాపల్లి లో భారీ ర్యాలీ తో ముగుస్తుందని తెలిపారు. దీనికి అన్ని తరగతులు ప్రజలు రైతులు మద్దతు పలికి రైతంగం పోరాటానికి మద్దతు ఇవ్వాలని వెంకన్న కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్ రాజు, బి టి దోర, డి శంకర్, బీమన్న, కె తాతబాబు, డి జమ్ములు, ఇరట గోపాలుడు, పి శ్రీరామమ, బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ సందర్భంగా

# పాప హోమ్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక పోటీలను ప్రారంభిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్

విశాఖపట్నం : సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ క్వార్టర్స్ లో గల పాప హోమ్ ప్రాంగణంలో చిత్రలేఖనము వ్యాస రచన పోటీలను పాప హోమ్ విద్యార్థులకు ఘనంగా నిర్వహించాము. పోటీలను ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యమ్ వి రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు సాంస్కృతిక పోటీలకు అనుమతి నిచ్చిన పాపహోమ్ కమిటీ సభ్యులకు సంస్థ నిర్వాహకులు సనపల నారాయణస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

పాప హోమ్ అధ్యక్షులు డి సూర్య సూర్యప్రకాశరావు కార్యదర్శి టి హేమచందర్ సంస్థ ప్రతినిధులు జి వి రమణ యస్ మాధవ స్వామి ఎన్ రవీంద్రకుమార్, ఎస్. ధనుంజయ స్వామి పాప హోమ్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 40 వార్డులో జోన్-5 జెడ్సీ పర్యటన




ములగాడ : 40 వ వార్డ్ కాకరలోవ లో జోన్-5 (న్యూ)జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం శనివారం పర్యటించారు. స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి అక్కడ ఉన్న ప్రజలకు చెత్తను వేరుచేసే పద్ధతి, దానివల్ల వచ్చే శుభ ఫలితాలు, వేరు చేయకపోతే దానివల్ల వచ్చే దుష్పలితాలు గురించి వివరించి, చేతను తడి, పొడి ప్రమాదకరమైన దానిగా వేరుచేసి ఇంటివద్దకు వచ్చిన పారిశుధ్య కార్మికులు అందచేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ ప్రతి ఒక్కరి ఇవాలని, దీనికి సంబంధించి వాలంటీర్ సెక్రటీస్ కృషితో విశాఖ ను మొదటి వరుసలో నిలపాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో 45 శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, టిపిఒ ఎస్జెవి రెడ్డి, సెక్రటీస్, ఏఇ సత్యనారాయణ, వాటర్ సప్లై ఏఇ కనక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి తాళలేక యువతి ఆత్మహత్య



మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తుటీపాల పంచాయతీ శివారు జంగాలపాలెం గ్రామానికి చెందిన గనిశెట్టి నాగమణి(17) అనే కళాశాల విద్యార్థిని కడుపునొప్పితో బాధపడుతూ మృతి చెందింది. అయితే గత కొంతకాలంగా ఈమెకు కొడుకు నొప్పి వస్తూ పోతూ ఉండేది. శనివారం కూడా ఈ నొప్పి విపరీతంగా రావడంతో బాధను తట్టుకోలేక ఇంటిలో ఉన్న ఫ్యాన్కు ఉరి వేసుకుంది. ఇంతలో తల్లి తండ్రులు చూసి ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేజీహెచ్లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి 10 గంటలకు మృతి చెందింది. యువతి మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదంను నింపింది. ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కరక రాము తెలిపారు.

### రామమందిర నిర్మాణంలో

# భాగస్వాములవడం అదృష్టం



అచ్యుతాపురం : అయోద్య రామమందిర నిర్మాణంలో భాగస్వాములవడం అదృష్టమని సమరత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బి వి రమణ అన్నారు. శనివారం మండలంలో జగన్న పేటలో నిధి సమర్పణలో బాగంగా సమావేశం నిర్వహించి కమిటి వారికి నిధి సేకరణ పుస్తకాలను అందజేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి విరళాలు సేకరించారు.

ఈ కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, స్వయం సేవకులు మేరుగు రాజారావు, ఉత్సవ కమిటి వారు పాల్గొన్నారు.

# కేజీబీవీ ప్రత్యేక అధికారిగా శ్రీదేవి



దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు బేతపూడిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి (ఎస్ ఓ)గా ఎం. శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గతంలో పనిచేసిన ఎస్ఓఎం విజయ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ ఓ మాడుగుల కస్తూర్బా గాంధీ విద్యాలయానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఎక్కువగా వచ్చిన శ్రీదేవి విజయనగరం జిల్లా దత్తిరాజేరు కేజీబీవీ నుంచి వచ్చి ఇక్కడ విధుల్లో చేరారు. ఈమెను స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

# గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖులు

అనకాపల్లి : ఉత్తరాంధ్ర ప్రసిద్ధి గాంచిన వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుండి ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్ధం తగిన ఏర్పాట్లు చేసారు. ఈసందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి, శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్, మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, ఎమ్మెల్సీలు బుద్ద నాగజగదీష్, పప్పల చలపతిరావు, డాక్టర్ విష్ణుమూర్తి, వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పట్టణ వైసీపీ అద్యక్షులు మందపాటి జానకి రామరాజు దంపతులు, పలకా రవి, టీడీపీ కార్పొరేటర్ అభ్యర్ధి శంకర్ల పద్మలత, తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరిని కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి, గౌరిపరమేశ్వరుల చిత్రపటాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అద్యక్షులు మద్దాల కూర్మారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి వాకాడ కృష్ణమోహన్, వేల్పులవీధి యువకులు, పెద్దలు, గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పెద్దలు యువకులు తదితరుల పాల్గొన్నారు.



రత్నాకర్‌ని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు



గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా



ఉత్సవ రథాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఎమ్మెల్యే

## ఈ నెల 26న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం

అన్నవరం : ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పోరేషన్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఈ నెల 26 వ తారీఖున విశాఖపట్నం ద్వారక నగర్ గ్రంథాలయం లో జరుగుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మధు పాత్రికేయ సమావేశంలో తెలియజేశారు అయితే ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సీనియర్ కార్మిక నాయకుడు విశాఖపట్నం హార్బర్ & పోర్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జెవి సత్యనారాయణ మూర్తి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీహెచ్ మెసేన్, గ్రామ వాలంటీర్ల ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెపి రాజు పలు ప్రజా సంఘాలు నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులో పని చేస్తున్న సూపర్ వైజర్స్,సేల్స్ మేన్స్ ఉద్యోగ భద్రత అంశాలు, అదే విధంగా ఇటీవల తొలగించిన షాపులలో పనిచేసిన కార్మికులను ఇతర ప్రభుత్వ విభాగాలలో ఉద్యోగ భద్రత కల్పించడం ఇప్పటి వరకు జమ చేసిన ఇఎస్ఐ, పిఎఫ్ వివరాలను కార్మికులకు అందించడం, సంవత్సరం బోనస్ ను వెంటనే మంజూరు చేయా లని అలాగే పలు సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించుట నూతన కార్య వర్గాన్ని ఎన్నుకుని పలు అంశాలపై చర్చించడం జరుగుతుంది అని తెలియజేశారు కావున ఈ సమా వేశానికి రాష్ట్రం లోని ప్రతీ ఉద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది.




## ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపేటపుడు హెల్మెట్ ధరించాలి



విశాఖపట్నం : రెండవ రోజు శనివారం 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలో భాగంగా గంభీరం గ్రామంలో ద్విచక్ర వాహన ర్యాలీని మరియు వాకతాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి రాజ రత్నం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు జరిపే వారమని, కాని ప్రజలలో ఇంకా రోడ్డు భద్రతా పై మరింత అవగాహన కల్పించేందుకు ఈ నెల 18.01.2021 నుండి 17.02.2021 వరకు ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుపుతామని, ఈ కార్యక్రమాలని కూడా రవాణా శాఖ మరియు పోలిసు శాఖ సమన్వయంతో జరుపుతున్నామని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యంగా నడపడం వలన మరియు ద్విచక్ర వాహనం నడిపేటపుడు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం వలన ఎక్కువగా జరుగుతున్నాయని దాని వలన వారొక్కరే కాకుండా వారి కుటుంబం ఆసరా లేకుండా పోతుందని, కనుక ప్రతి ఒక్కరు విధిగా ద్విచక్ర వాహనం నడిపినపుడు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రముల వాహనములు నడిపేటపుడు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలియజేశారు. అనంతరం ద్వి చక్ర వాహన ర్యాలీని మరియు వాకతాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీదారులు హరి ప్రసాద్, బి.రాజారావు, టి.వేణుగోపాలరావు, సహాయక మోటారు వాహనముల తనిఖీ దారు అమృత కుమారి, సి.ఐ ఆనందపురం నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో జనసేన పార్టీ బలోపేతం

### జనసేన నియోజకవర్గ సమన్వయకర్త సూర్యచంద్ర



మాట్లాడుతున్న జనసేన సమన్వయకర్త సూర్యచంద్ర

గొలుగొండ : గొలుగొండ మండలంలో జనసేన పార్టీ బలోపేతం అవుతుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శనివారం సూర్యచంద్ర అధ్యక్షతన గొలుగొండ మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాతమల్లంపేట, కేడిపేట, కొంగసింగి ఇతర గ్రామాల్లో పర్యటించి అభ్యర్థులను సిద్ధం చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మండలంలో అన్ని గ్రామాల నుండి జనసేన, బిజెపి సంయుక్త ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక చేసి పంచాయతీ పోరులో నిలబడతామన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అవకతవకలపై ప్రజలకు వివరించే విధంగా చైతన్యం తీసుకువస్తామన్నారు. గ్రామగ్రామాన జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా, ప్రతి పంచాయతీ కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అలాగే ప్రతి గ్రామంలోని జనసైనికులకు క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. గొలుగొండ మండలం లోని ముఖ్య నాయకుల వద్ద క్రియాశీలక సభ్యత్వంకు సంబంధించిన లింకులు పంపించిన వారందరిని సంప్రదించి మండలంలో ఉన్న ప్రతి జనసైనికుడు క్రియాశీలక సభ్యత్వం నమోదుతో పాటు ఇన్సూరెన్స్ అవకాశం వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, గొలుగొండ మండలం నాయకులు గెడ్డం దొరబాబు, ఈ.నాగేశ్వరరావు, పాతాళ శివ, ఎర్రప్రసాద్, చిన్నవర్మ, జి.లక్ష్మణ్, బి.వర్మ, ఎ.శివ, డి.శివ, బి.వంశీ, పోతురాజు జనసైనికులు పాల్గొన్నారు.

## రూగోస్ తెల్లదోమ నియంత్రణపై అవగాహన





పరవాడ: కొబ్బరి మరియు ఇతర పంటలును అశించి,ఇటీవల కాలంలో విపరీతింగా నష్టపరిస్తున్న రూగోస్ తెల్లదోమనియంత్రణ పద్ధతిపై రైతులుకు శనివారము పరవాడ మండలము నాయుడుపాలెం పంచాయితీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యానశాఖ విశాఖపట్నం వారు ఏర్పాటు చేయబడిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కొవ్వూరు పరిశోధన స్ధానం ఉద్యానశాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అనంతరము అయన మాట్లడుతూ రైతులు అందరూ సామూహికంగా ఈనియంత్రణ పద్ధతులును పాటించాలనీ కోరారు.తెల్లదోమవలన మసిబారిన అకులుకు గంజినీళ్ళను పిచికారి చేయడము ద్వారా మసిని వదిలించవచ్చు అని తెలిపారు. అతర్వాత ఇసారియా అనే శిలేంద్రయా ద్రవణాన్ని గానీ లేదా వేపనూనె (10,000పిపిఎమ్ ) ఒకమిల్లీ లీటరునీటికి చొప్పున కలిపి15-20రోజుల వ్యవదిలో రెండులేదా మూడుసార్లు పిచికారిచేయడము ద్వారా తెల్లదొమను నియంత్రించవచ్చు అని తెలిపారు. అనంతరము ఉద్యాన అదికారణి జి.రాధిక మాట్లడుతూ రైతులుకు సలహలు ఇవ్వడానికి,రాయితీలు అందించడానికి గ్రామస్ధాయిలో ఏర్పాటుచేయబడిన రైతు భరోసా కేంద్రాలును వినియోగించుకోవాలని రైతులును కోరారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానహయకులు అనూష,పృద్వీ,వాలీంటర్ విజయ, సంకల్పఫలరైతు సంఘం ప్రతినిధి వెంకటేశ్వర్లు ,అభ్యుదయ రైతులు కూండ్రపు సీతారామయ్య,బండారు బాబురావు,గంగరాజు మరియు అదిక సంఖ్యలో రైతులు తథితర్లు పాల్గోన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక



ములగాడ : జీవీఎంసీ 59వ డివిజన్లో జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి పొలిమేర హరిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జింక్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా నేతాజీ సుభాస్ చంద్ర బోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను నెలకొల్పి బ్రిటిష్ వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన మహోన్నత వ్యక్తి చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జన కు ఆయన చేసిన సేవలు భారతదేశం ఎన్నటికీ మరువలేనిది అని అన్నారు.ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కొకిలి గడ్డ విజయబాబు, కొత్తలంక భువనేశ్వరి ,ప్రేమ్ కుమార్, మోహన్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన

## ఘనంగా నారా లోకేష్ 38వ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అధ్యక్షతన తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ 38 వ జన్మదిన వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భముగా కేక్ కట్ చేసారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు ప్రసంగిస్తూ తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత రాజకీయ విలువలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రజా, రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎవరికి ఏ కష్టమొచ్చినా నేను ముందు ఉంటానని భరోసా కల్పిస్తూ దూసుకెళ్తున్న యువకెరటం నారా లోకేష్ బాబు అని, తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా, తెదేపా కార్యకర్తల సంక్షేమనిధి సమన్వయకర్తగా, పంచాయితీరాజ్ ఐటీ శాఖ మంత్రి గా తనదైన శైలిలో తన బాధ్యతలకు వన్నె తేవడమే కాక వ్యూహకర్తగా తన సత్తాచాటి గొప్ప నేతగా రాణించారని అని ఆయన వివరించారు. తండ్రి నారా చంద్రబాబు నాయుడుకు తగ్గ తనయుడిగా తాత డాక్టర్ నందమూరి తారకరామారావు కు ముద్దుల మనవడిగా వారి పేరు ప్రతిష్టలకు భంగం కలగకుండా రాణించిన యువనేత నారా లోకేష్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకట పట్టాబి రామ్, వానపల్లి రవి కుమార్, కృష్ణ, బైరెడ్డి పోతం రెడ్డి. కాళ్ల శంకరు. నక్క కనకరాజు.ఎల్లపు శ్రీనివాసరావు ఎస్. వి. రమణ, సేవిలి సతీష్ కుమార్,. రమణారెడ్డి. గాడి సత్యం. నాగోతి శివాజీ, ధర్మారావు. మజ్జి రమణి. పొడుగు కుమార్.ముగడ అప్పారావు. స్వామి. సారిపల్లి మహేష్.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6వ వార్డు అభివృద్ధిలో భాగంగా బక్కన్న పాలెం లో శనివారం రోడ్లు, డ్రైనేజీలు నిమిత్తం సుమారు 2 కోట్ల 24 లక్షల తో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కుల మతాల భేదం చూడం అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరో వార్డు లో ఇప్పటి వరకు 16 కోట్ల 32 లక్షలు ఖర్చు చేశామని ఆయన అన్నారు.అలాగే వార్డులో సంక్షేమ పథకాలు కు 13 కోట్ల 47 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. పరిపాలనలో దేశంలోనే 3వ స్థానంలో ముఖ్యమంత్రి జగన్ నిలిచారని,ముఖ్యంగా జగన్ మహిళ పక్షపాతని అన్నారు. ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండి పడ్డారు.

అనంతరం లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అభ్యర్ధి లక్ష్మి ప్రియాంక, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్లా సుజాత,పిళ్లా సత్యనారాయణ, వైఎస్సార్సీపి 6వవార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, పోతిన సాంబ, పోతిన శ్రీనివాసు, 5,7 వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులు పోతిన సంధ్యా లావణ్య, పోతిన లక్ష్మీపరమేశ్వరి, ఇఎన్ఎస్ చంద్రరావు, పిళ్లా రమణబాబు, పోతిన ఎల్లాజి, మూర్తిబాబు, వంకాయల మారుతి ప్రసాద్, వాండ్రాసి రవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నా రాంబాబు ఎలా గెలుస్తారో చూస్తా : పవన్



ఒంగోలు: పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న జనసేన కార్యకర్త వెంగయ్య కుటుంబాన్ని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ..''ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేలు ఎన్నికల్లో రూ. కోట్లు ఖర్చు పెడుతున్నారు... కానీ, పేదల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. జనసేన కార్యకర్తలపై పదే పదే దాడులు చేస్తే ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసని హెచ్చరించారు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా.. వచ్చే ఎన్నికల్లో అన్నా రాంబాబు అసెంబ్లీలో అడుగు పెట్టకుండా చూసే బాధ్యత తాము తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులతో సమావేశం ముగిసిన తర్వాత ప్రకాశం జిల్లా ఎస్పీని కలిసి పవన్ వినతి పత్రం సమర్పించారు. వెంగయ్య ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డిసెంబరు 16న కోనపల్లికి వచ్చిన ఎమ్మెల్యే రాంబాబును డ్రైనేజీ అధ్వాన్న పరిస్థితిపై వెంగయ్య ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే ఎదురు దాడికి దిగడంతో కంగుతున్న జనసేన కార్యకర్త ఎమ్మెల్యేకి దండం పెట్టి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన వెంగయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని జనసేన శ్రేణులు ఆరోపిస్తున్నాయి.

# 25వవార్డులో గెడ్డలు ఆక్రమణలను పరిశీలించిన

### - ఉత్తర సమన్వయకర్త కె కె రాజు



సీతమ్మపేట : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు జీవీఎంసీ అధికారులతో కలిసి 25 వార్డులో పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. మధురానగర్ ఏరియాలో గల రజకులు ఏర్పాటు చేసుకున్న దోబీఖానను,గెడ్డలు సైతం ఆక్రమణలు గురైనట్లు స్థానిక రజకులు కె.కె రాజుకి విన్నవించటంతో ఈ గెడ్డలు ఆక్రమణలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఇక్కడ గెడ్డల్లో రజకులు ఏర్పాటు చేసుకున్న దోబీఖానాలు సైతం అక్రమంగా కబ్జా చేయడం చాలా దారుణమన్నారు.

వీటిపై అధికారులతో మాట్లాడి సర్వే చేసి త్వరలోనే ఆక్రమణలు తొలిగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-2 కమిషనర్ శ్రీనివాస్ , ఏఈ , ఏసీపీ , వీఆర్ఓ 25వార్డు అభ్యర్థి సారిపిల్లి గోవింద్, బి.గోవింద్, పద్మ సచివాలయంసిబ్బంది,వాలంటరీలు 25వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మ్యూజియంను పున:ప్రారంభించిన కమిషనర్





విశాఖపట్నం : కరోనా వైరస్ ప్రభావం వలన మూతపడిన విశాఖ మ్యూజియంను జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన శనివారం నాడు తిరిగి పున:ప్రారంభించి, సందర్శకులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మ్యూజియంను సందర్శించిన పర్యాటకులతో ముచ్చటించారు. కరోనా వైరస్ పూర్తిగా నిర్మూలన కానందున, పర్యాటకులు తగు జాగ్రత్తలు పాటించాలని, మాస్కులను ధరించి, మ్యూజియంను సందర్శించాలని కోరారు. మ్యూజియంను తిరిగి పున:ప్రారంభించిన రోజున సందర్శించిన పిల్లలకు స్వాగతిస్తూ, తీపి మిఠాయిలను పంచారు. మ్యూజియం మరింత అభివృద్ధి చేయుటకుగాను నూతన ప్రతిపాదనలతో ముందుకు రావాలని మ్యూజియం క్యూరేటర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం క్యూరేటర్ బి. సన్యాసి నాయుడు, మ్యూజియం సిబ్బంది, సందర్శకులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ పై అనుమానాలు ఉన్నాయి

### - రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి



విశాఖపట్నం : అందరికీ ఇల్లు, ఇళ్లస్థలాలు అంటూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం హర్షణీయమే అని, కానీ ప్రజల చేతికి ఇస్తున్న కాగితాల పై అనుమానాలు ఉన్నాయని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై శనివారం రమణి కుమారి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ఇళ్ల పట్టాల పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారని పేదలకు ఎటువంటి మోసం చేయకుండా ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆమె సూచించారు.

గతంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 500 రూపాయలు , 12,500 రూపాయలు, 25,000 రూపాయలు, 100000 రూపాయలు రకరకాల schemes పెట్టి 250 స్క్వేర్ ఫీట్ కొంతమందికి, 375 నుండి 500 స్క్వేర్ ఫీట్ కొంతమందికి ఇస్తామని చెప్పి డబ్బులు కట్టించుకున్నారు. వాళ్లకి నేటివరకూ ఇళ్లస్థలాలు ఇవ్వలేదు ఇప్పటికి డబ్బులు కట్టిన వారు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు అయినప్పటికీ వారికి సమాధానం చెప్పే నాథుడు లేడు. తెలుగుదేశం పార్టీ అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఆ విధంగా మోసం చేసింది.

ఈరోజు మరి మీరు వైసీపీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏ ఊరు, ఏ పట్టానెంబరు, ఏ సర్వే నెంబరు, ప్లాట్ నెంబర్, కనీసం అధికారి సంతకము, స్టాంపు లేకుండా మీరు ఇచ్చే పత్రాల

ద్వారా ప్రజలకు ఎటువంటి న్యాయం జరుగుతుందని మీరు అనుకుంటున్నారు? న్యాయపరమైన ఇబ్బందులు తొలగిన వెంటనే ఇస్తామని మభ్యపెడుతున్నారు.

రాష్ట్రంలో న్యాయపరమైన సమస్యలు లేని చోట లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలు పంపిణీ ప్రారంభించి రిజిస్ట్రేషన్ చేయించాలని రమణకుమారి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారం దాదాపు 27 లక్షల మందికి గృహవసతి కల్పిస్తున్నట్టు చెబుతున్నారని కోర్టు కేసులు లేనిచోట అధికారకంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రమణి కుమారి కోరారు.

# అహంకారంతో ఎన్నికల నోటిఫికేషన్..

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు



తాడేపల్లి: మూడేళ్ల పాటు నిద్రపోయిన ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్.. మూడు నెలల కోసం ఎందుకు తొందరపడుతున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అంబటి రాంబాబు ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబుకు అనుకూలమైన అధికారులతో..ఎన్నికలు నిర్వహించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ''నిమ్మగడ్డ సమావేశం పొలిటికల్ ప్రెస్‌మీట్‌లా అనిపించింది. 2018లో పంచాయతీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదు?. ఎన్నికల నిర్వహణలో మూడేళ్లుగా ఈసీ ఎందుకు విఫలమైంది?.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు.. ఈ న్యాయపోరాటం ఎక్కడికి పోయింది?.ఎన్నికల నిర్వహణ ఒక విధి అనే భావన ఎక్కడా కనిపించట్లేదు. అహంకారంతో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారని'' అంబటి దుయ్యబట్టారు. తమకు ప్రజలు, ఉద్యోగుల ప్రాణాలు ముఖ్యమని ఆయన తెలిపారు. వ్యాక్సినేషన్, ఎన్నికలు ఒకేసారి నిర్వహించటం సాధ్యం కాదని.. వ్యాక్సినేషన్ చేస్తే కోవిడ్ తగ్గుతుంది. ఎన్నికలు నిర్వహిస్తే కోవిడ్ పెరుగుతుందన్నారు. వ్యాక్సినేషన్ ముఖ్యమా? ఎన్నికలు ముఖ్యమా?. ఎన్నికల్లో ఏకగ్రీవాలు కాకూడదా? అని ప్రశ్నించారు. ''ఏకగ్రీవాలు జరిగిన చోట స్పెషల్ మోనటరింగ్ పెడతారంట. ఏకాభిప్రాయంతో ఏకగ్రీవాలు జరిగితే అభివృద్ధి సాధ్యం'' అని తెలిపారు. నిమ్మగడ్డ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని.. ఎన్నికలు సజావుగా సాగకపోతే ప్రభుత్వానిదే బాధ్యత అంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. నిమ్మగడ్డ వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నట్లు ఉన్నాయని అంబటి రాంబాబు మండిపడ్డారు.

# ఎవరి రాజకీయ లబ్ధి కోసం ఈ ఎన్నికలు..

### నిమ్మగడ్డ తీరుపై స్పీకర్ తమ్మినేని సీతారాం ధ్వజం



శ్రీకాకుళం: ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ప్రెస్ మీట్ కేవలం పొలిటికల్ సమావేశంలా ఉందని ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2018లో జరగాల్సిన స్థానిక ఎన్నికలు.. 2021లో జరగడానికి కారకులు ఎవరని ప్రశ్నిస్తూ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ''రాష్ట్రంలో మెడికల్ ఎమర్జెన్సీ ఉన్న తరుణంలో ఎవరి ప్రాపకం, రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మీరు చుట్టూ అద్దాలు బిగించుకుని ప్రెస్ మీట్ పెట్టారు. రేపు ఎన్నికల పోలింగ్ కోసం ఇతర ప్రాంతాల నుండి వలస కార్మికులు వస్తారు. గతంలో వలస కార్మికుల ద్వారా కరోనా వ్యాపించిన సందర్భం ఉంది. కరోనా సెకండ్ వేవ్ మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఇటువంటి తరుణంలో ఎన్నికల నిర్వహిస్తే కరోనా బారిన పడి ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత తీసుకుంటారు. మీరు ఫాల్స్ ప్రెస్టేజ్‌కు పోతున్నారు. మీరు కుర్చీలో ఉండగా ఎన్నికలు జరపాలా.. మరొకరు జరపకూడదా.. ఎందుకంత నియంతృత్వ పోకడ'' అంటూ తమ్మినేని సీతారాం నిప్పులు చెరిగారు. ఫ్రంట్ లైన్ వారియర్స్ రక్షణ కల్పించాల్సిన బాధ్యత మీపై లేదా.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేసి బెదిరింపు ధోరణిలో వెళ్లడం సబబేనా.. ఒక రాజ్యాంగ వ్యవస్థ అధిపతిగా ఉండి నిబంధనలను అతిక్రమిస్తున్నారు. సీఎస్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా న్యాయస్థానం తీర్పును మీరు ఉల్లంఘించలేదా అంటూ స్పీకర్ ప్రశ్నలు గుప్పించారు.

''రాజ్యాంగంలో పొందు పరచిన ఫోర్స్ మెజర్ కేసు క్రింద పరిగణించి ఎన్నికలను ఆపాల్సిన అవసరం ఉంది. ఎన్జీవోలు ఎన్నికల విధులు బహిష్కరించారు. రేపో మాపో పోలీసులు కూడా ఎన్నికలను బహిష్కరిస్తారు. అప్పుడు ఎవరు ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికలు వద్దని ఉద్యోగులు, ప్రజలు తిరగబడితే మీ పరిస్థితి ఏంటి. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ఉంది. దాన్ని కాలరాస్తూ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న మీకు రైట్ టూ లివ్ ఆర్టికల్ మీకు తెలియదా..?. కొద్ది మంది వ్యక్తుల ప్రయోజనాల కోసం మీరు తీసుకున్న నిర్ణయం ప్రజల ధన, మాన, ప్రాణాలకు భంగం వాటిల్లుతుంది. దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది. న్యాయస్థానం ఏం చెబుతుందో వేచి చూడాలి. దీనిపై ప్రజలు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# పార్లమెంట్ నార్త్‌బ్లాక్‌లో హల్వా వేడుక



న్యూఢిల్లీ: ప్రతి ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు హల్వా వేడుక నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సాయంత్రం పార్లమెంట్ నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్‌తోపాటు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్, ఆ శాఖ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాధారణంగా అయితే హల్వా వేడుక పూర్తి కాగానే బడ్జెట్ ప్రతుల ప్రింటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కానీ, కరోనా మహమ్మారి నేపథ్యంలో ఈ సారి బడ్జెట్ ప్రతులనుగానీ, ఆర్థిక సర్వే ప్రతులనుగానీ ప్రింట్ చేయడం లేదు. ఆయా ప్రతులను డిజిటల్ రూపంలో సభ్యులకు అందజేయనున్నారు. కాగా, హల్వా వేడుకలో పాల్గొన్న అధికారులు, మంత్రులు, ఇతర సిబ్బంది అందరూ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవరకు నార్త్ బ్లాక్‌లోనే ఉండనున్నారు.

కాగా, ఈసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు దశల్లో జరుగుతాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. జనవరి 29 నుంచి ఫిబవరి 15 వరకు తొలి దశ, మార్చి 8 నుంచి ఏప్రిల్ 8 వరకు రెండో దశ సమావేశాలు జరుగనున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాజ్యసభ, మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com